క్లుప్తంగా

గోవా మద్యం పట్టివేత



కృష్ణా: మండల సరిహద్దులోని చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం సాయంత్రం ఎక్సైజ్, స్థానిక పోలీసులు వాహనాలను తనిఖీచేస్తున్న సమయంలో గోవా నుంచి తీసుకొచ్చిన 9.5 లీటర్ల మద్యం లభించిందని, దాని విలువ దాదాపు రూ. 13వేల వరకు ఉంటుందని ఎక్సైజ్ సీఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కర్ణాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నామని, మద్యంతోపాటు మాదక ద్రవ్యాలు, డబ్బు రవాణ కాకుండగా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సయ్యద్‌బాషా, శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో మోసం



కోస్గి: రాష్ట్ర అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శమని పాలమూరు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని సంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పేరుతో మాయమాటలు చెబుతూ ప్రచారం చేస్తుందన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండే ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలన్నారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సేవకుడిగా అందుబాటులో ఉండి సేవా చేసే అవకాశం ఇచ్చి రెండోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. మ్యాకల రాజేష్, కౌన్సిలర్లు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌కే సాధ్యం



ఆత్మకూర్: మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మరోసారి ఓట్ల రూపకంలో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్, మతవిద్వేషాలను రెచ్చగొట్టేందుకు బీజేపీ నాయకులు వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో ఆడ కూతుర్లకు కేసీఆర్ మావయ్యగా మారారని, ఖాళీ స్థలం ఉన్నవారందరికి గృహలక్ష్మి పథకం ద్వారా సొంత ఇంటికల సాకారం కాబోతుందని అన్నారు. నియోజకవర్గంలో బీడుబారిన లక్షల ఎకరాలు నేడు సాగులోకి వచ్చాయన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని పేర్కొన్నారు.

బీజేపీలో చేరిక



ఊట్కూర్: మండలంలోని బాపూర్ చెందిన సింగల్ విండో డైరెక్టర్ వెంకట్‌రెడ్డి ఆదివారం బీజేపీ అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జలంధర్‌రెడ్డి మాట్లాడుతూ 30న అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, రమేష్, ఆంజనేయులు, కిష్టప్ప, ఉషనప్ప తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రచారం

కృష్ణా మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని, తమ పార్టీ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అన్ని అమలవుతాయన్నారు.

● నర్వ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు.

● మద్దూరు మండలంలోని పెదిరిపాడ్ గ్రామ ఉపసర్పంచ్ మణివర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, జనార్దన్‌రెడ్డి కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు హన్మిరెడ్డి, వీరారెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

● మాగనూర్ మండల పరిధిలోని నేరడగం గ్రామానికి చెంది 20మంది మైనార్టీ యువకులు ఆదివారం ఎమ్మెల్యే సతీమణి చిట్టెం సుచరిత సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మరోసారి మక్తల్‌లో ఆయనను గెలిపించుకునేందుకు తమవంతు కృషిచేస్తామన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి

నారాయణపేట/మరికల్: తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని.. హ్యాట్రిక్ కొడతామని.. కేసీఆర్ మరోసారి సీఎం కావడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ధన్వాడ మండలంలోని గున్ముక్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్‌కు చెందిన 60మంది, నారాయణపేట మండలంలోని పిల్లిగుండ్లతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. దీంతో వారికి కండువాలు వేసి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు చేస్తున్న విషప్రచారాన్ని నియోజకవర్గంలో అన్నిస్థాయిల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఎక్కడికక్కడ తిప్పికొడుతున్నాయన్నారు. తొమ్మిది ఏళ్లలో ఎంతో ప్రగతి సాధించామని వివరించారు. 60 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని.. విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు దూసుకుపోతున్నామన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం..

జిల్లా కేంద్రంలోని నారాయణపేట మున్సిపాలిటీలోని ఏడో వార్డులో ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. పేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అధికారమే పరమావధిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఎస్.ఆర్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. నమూనా ఈవీఎంతో ప్రజలకు అవగాహన కల్పించారు. నవంబర్ 30న మీ అమూల్యమైన ఓటును కారుగుర్తుకు వేయించి భారీమెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు.



నారాయణపేటలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని గెలిపించాలి

నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించి ఓటువేయాలని జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సురేఖ అన్నారు. ఆదివారం మరికల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని మూడోసారి అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో రామస్వామి, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, బసంత్, రాములు, మల్లేష్, రాజేశ్వర్‌రెడ్డి, నరహరి, ఆంజనేయులు, లక్ష్మయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం



నారాయణపేటలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న మహిళలు

నారాయణపేట రూరల్: పట్టణంలోని అంబా భవాని దేవాలయంలో ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాత్రి కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. కార్తీక పౌర్ణమి ని పురస్కరించుకుని అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చన, పుష్పాలంకరణ, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున హాజరై కార్తీక దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం కొంత సమయాన్ని ఆధ్యాత్మిక చింతనకు కేటాయిస్తే మోక్షానికి మార్గం సుగమమవుతుందన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో దైవభక్తి పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ పెద్దలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని ఆదివారం కార్తీక పౌర్ణమి నిపురస్కరించుకుని భవాని మందిర్ ఎస్ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 101 దీపాలను వెలిగించారు. అశోక్, మహిళలు రాధా, జయశ్రీ, గాయత్రి, రేఖాబాయి, లక్ష్మి పాల్గొన్నారు.



ఊట్కూర్‌లోని ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పడకేసిన పారిశుద్ధ్యం

మాగనూర్: మండలంలోని తళంకేరిలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామంలోని పలు కాలనీలో మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతోపాటుగా గ్రామంలోని ఇళ్లమధ్య ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



బీఆర్ఎస్, బీజేపీ ఒకగూటి పక్షులే



అమరచింతలో ప్రచారం నిర్వహిస్తున్న వాకిటి లలిత, కాంగ్రెస్ నాయకులు

అమరచింత/మాగనూరు: కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే నిత్యం నియోజకవర్గ ప్రజల వెన్నంటూ ఉంటూ నిరంతరం ప్రజా సేవలో ఉంటామని మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత అన్నారు. పట్టణంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజవళి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు దేవాలయల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజలను కులాల వారిగా విభజించి వారిలో మత విద్వేషాలను రగిలిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కగూటి పక్షులన్నారు. దేశ ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతున్నామని ప్రగల్బాలు పలుకుతున్న సీఎం కేసీఆర్ తన ఫాంహౌస్‌తో పాటు తమ భవనాలను బంగారు మయం చేస్తున్నాడని ఆరోపించారు. మక్తల్ నియోజకవర్గంలో ప్రజలు అభివృద్ధి జరగలేదని వాపోతుంటే స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచామని ప్రకటించుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూం నిర్మించలేని స్థితిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందన్నారు.

ఇంటింటి ప్రచారం..

మాగనూర్ మండల కేంద్రంలో వాకిటి శ్రీహరిని గెలిపించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్రం, నియోజకవర్గం సంపూర్ణంగా అభివృద్ధి కావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పదేళ్ల తెలంగాణను బీఆర్ఎస్ పాలించిన కనీసం పేదలకు ఇళ్లు కూడా కట్టించాలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు.



మాగనూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాగనూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం కొనసాగించారు. పది ఏళ్ల తెలంగాణను బీఆర్ఎస్ పాలించిన కనీసం పేదలకు ఇళ్లు కట్టించలేని దౌర్భగ్యస్థితిలో ఉందన్నారు. ప్రజలు తమ విలువైన ఓటును కాంగ్రెస్‌కు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

నారాయణపేట రూరల్: ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని రూరల్ ఎస్ఐ జయప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని తిర్మలాపూర్, చిన్నజట్రం, అప్పక్‌పల్లి గ్రామాల్లో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల సంఘం, పోలీసుశాఖ అన్నిఏర్పాట్లు చేసిందన్నారు. ఎలాంటి రకాలుగానైన భయభ్రాంతులకు గురిచేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డబ్బులు, గిఫ్టుల రూపకంగా ఇస్తే తీసుకోవద్దని, స్వచ్ఛందంగా నచ్చిన వ్యక్తులకు ఓటు వేయాలన్నారు. ఎన్నికల విషయంలో ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.



తిర్మలాపూర్‌లో ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న ఎస్ఐ

పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించండి

స్టేషన్ మహబూబ్‌నగర్: శాసనసభ ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు ఉందని ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. మొదటి విడత ఎన్నికల శిక్షణ సమయంలో ఓటు కోసం దరఖాస్తు చేసుకున్న కొందరు ఉపాధ్యాయులకు ఇంత వరకు ఓటు రాలేదని, ఇలాగే జరిగితే పెద్ద మొత్తంలో ఉద్యోగులు ఓటుహక్కు కోల్పోవాల్సి వస్తోందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ ఓటుహక్కు వినియోగించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యం పెంపు



బెల్టులు పొందిన విద్యార్థులతో కరాటే మాస్టర్లు

మహబూబ్‌నగర్ క్రీడలు: కరాటే మార్షల్ ఆర్ట్స్‌తో దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ స్పోర్ట్స్ ఫౌండర్, సీనియర్ మాస్టర్ సాలాం బిన్ ఉమర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎంవీఎస్ మైదానంలో ఆదివారం డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ మహబూబ్‌నగర్ అర్బన్ అధ్యక్షుడు, మాస్టర్ ఎస్‌కే మోసీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో రాణించేవారు చదువులో కూడా ముందుంటారన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరారు. డ్రాగన్ షోటోకాన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు 200 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు బ్లాక్‌బెల్టు, ఎల్లో బెల్టు 120, గ్రీన్ బెల్టు 25, ఆరెంజ్ బెల్టు 25, మెరూన్ 10, బ్రౌన్ బెల్టు 10, బ్లూ బెల్టు 10 మంది సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ సి.అమ్రేష్, కార్యదర్శి షేక్ అబ్దుల్ సలాం, కరాటే మాస్టర్లు మోసీన్, శేఖర్, ఫహీం, అర్బత్ తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో ఆదివారం మండలస్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ ప్రతినిధులు మాట్లాడుతూ నాలుగు విభాగాల్లో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించామని.. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా, పట్టణశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదకర బావిని పూడ్చాలి

మాగనూర్: మండల పరిధిలోని పర్మన్‌దొడ్డిలో గ్రామ మధ్యలో ప్రధాన రహదారి పక్కన ఓ పురాతన బావి ప్రమాదకరంగా ఉంది. బావి చుట్టు ముళ్లపొదల, చెత్తచెదారం పేరుకుపోవడంతో అసలు అక్కడ బావి ఉన్నట్లు గుర్తించడానికి అవకాశం కూడా లేకుండా పోయిందని గ్రామస్తులు అంటున్నారు. దీంతో మూగజీవాలు, చిన్నారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకర బావిని పూడ్చివేయాలని కోరుతున్నారు.



ఆశీర్వదించండి.. ప్రజాసేవలో ఉంటాం



మందిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వర్కటం జగన్నాథ్‌రెడ్డి

మక్తల్: ఒక్కసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు నిరంతరం ప్రజా సేవలో ఉంటామని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వర్కటం జగన్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలం మందిపల్లిలో ప్రచారం చేసి మాట్లాడారు.. గ్రామానికి తాగునీటి కోసం రూ.10లక్షలు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికోసం కృషిచేస్తాని అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా సేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఎస్పీలో చేరారు. వారిని పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాష్ట్రస్థాయి టోర్నీలో చాంపియన్‌గా నిలవాలి

మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో జిల్లా జట్టు మెరుగైన ప్రతిభ కనబరిచి చాంపియన్‌గా నిలవాలని జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్ అన్నారు. జిల్లా సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎంపికలను ఆదివారం జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమూర్తిగౌడ్ మాట్లాడుతూ గతంలో కబడ్డీ టోర్నీలో జిల్లా జట్టు రాణించాయని, ఇదే స్ఫూర్తితో ఈ టోర్నీలో విజేతగా నిలవాలన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీలో ప్రతిభచాటి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లా బుసాపూర్‌లో వచ్చే నెల 4 నుంచి 6 వరకు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ టోర్నీ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ శ్రీరాములు, వేణుగోపాల్‌రెడ్డి, సూర్యప్రకాశ్, నర్సింహులు, పాపారాయుడు, శ్రీనివాసులు, మేరీపుష్ప, మల్లేష్, లతీఫ్, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కబడ్డీ జట్లతో అసోసియేషన్ ప్రతినిధులు

పొంచి ఉన్న ముప్పు

- ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు
- రక్షణ కంచె లేక బలవుతున్న మూగజీవాలు
- పట్టించుకోని అధికారులు

మాగనూర్: మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ లేకపోవడంతో మూగజీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. లో ఓల్టేజీ సమస్యను నివారించడానికి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్న విద్యుత్‌శాఖ వాటి చుట్టూ రక్షణ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోంది. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మాగనూర్ పట్టణంతోపాటు వర్కూర్, గురువలింగంపల్లి, నేరడగం, ఉజ్జెల్లి, బైరంపల్లి, వడ్వాట్, అడవిసత్యారం, కోల్పూర్, మందిపల్లి తదితర గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టు రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మాగనూర్ సమీపంలో వారం క్రితం పశుగ్రాసం కోసం వెళ్లిన గేదె రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో అక్కడికక్కడే మృతిచెందింది. గ్రామంలో ఇలా గేదెలు, మేకలు మృతి చెందడం సర్వసాధారణం అయింది. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్లను గద్దెలపై నిర్మిస్తున్నప్పటికీ పాత వాటిని మాత్రం పట్టించుకోవడం లేదు. విద్యుత్ శాఖాధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



మాగనూర్‌లో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన గేదె(ఫైల్)

నిర్లక్ష్యం వల్లే..

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారుతరచుగా ప్రమాదాలు జరుగుతున్నా విద్యుత్‌శాఖ అధికారులో మాత్రం చలనం లేదు. మరిన్ని ప్రమాదాలు సంభవించకముందే అధికారులు జాగ్రత్త పడాలి.

– శేఖర్, గురువలింగంపల్లి

వెంటనే స్పందించాలి..

ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా మారాయి. దీంతో మగజీవాలు బలవుతున్నాయి. అలాగే రోడ్ల ప్రక్కన ఎలాంటి రక్షణలేని ట్రాన్స్‌ఫార్మర్లతో వాహనదారులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. వెంటనే అధికారులు స్పందించి రక్షణ కంచె ఏర్పాటు చేయాలి.

– మాధవరెడ్డి, రైతు, వడ్వాట్

దిమ్మెలు పెంచుకోవాలి..

గతంలో రక్షణ కంచె ఏర్పాటు చేసే అవకాశాలు ఉండేవి. అయితే గతంలో కంచెలు ఏర్పాటు చేయడంలో అవినీతి జరగడంతో వాటిని అధికారులు పూర్తిగా తొలగించారు. ప్రస్తుతం దిమ్మెల పెంపుదల చేసుకునేందుకు చర్యలు తీసుకుంటాం.

– దేవేంద్రనాయుడు, విద్యుత్‌శాఖ ఏఈ, మాగనూర్

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com